

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
పేజీలు : 08
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం, 10.04.2024
Follow :

# ఉగాది వేడుకలు.. పంచాంగ శ్రవణాలు







మంగళవారం జిల్లాలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సాయంత్రం పలు ఆలయాల్లో, వేదికల్లో పండితులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలకు నియోజక వర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పంచాంగ శ్రవణం మొదట పురోహితులు సాంబశివ శర్మ భగవంతుని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో పంచాంగం చదివి వినిపించినారు.ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నాయకులు మడుపు మోహన్, మునిగంటి అనిల్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, సిరాజ్ హుస్సేన్, పొన్నం మధు, బాల బద్రి శంకర్, పడిశెట్టి భూమయ్య, రోళ్ళ సతీష్, సిరిపురం నాగప్రసాద్, విక్టర్, కుంభాల రాజ్ కుమార్, కుర్ర పోచయ్య, నూనె గోపాల్ రెడ్డి, పెంచాల లక్ష్మణరావు, వీర దేవేందర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గాలిపెల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో రామకృష్ణ శర్మ చే ఉగాది పంచాంగ శ్రవణంశ్రీ క్రోధి నామ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు మిత్రులు శ్రేయోభిలాషులు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగర కాంగ్రెస్ కార్యాలయంలో రామకృష్ణ శర్మ చే పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. టిఎన్జీఓల భగత్ నగర్ అపార్ట్మెంట్ శాంతి నివాసంలో ఉగాది పండుగ పంచాంగ శ్రవణం వినిపించారు. టీఎన్జీవోస్ శాంతినివాసం అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, సత్యనారాయణ వారి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ముప్పిడి కిరణ్ కుమార్, తాసిల్దార్ లక్ష్మీనరసింహారావు, మామిడి రమేష్, సురేషన్న గంగారపు రమేష్, రాగి శ్రీనివాస్, టీఎన్జీవోస్ శాంతినివాసం అపార్ట్మెంటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

– కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి)



## అభివృద్ధి,సంక్షేమంలో రాజీలేదు

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**మంథని(జనంసాక్షి):** తెలుగు నూతన క్రోధి నామ సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా బాగుండాలని, అందరి గురించి మంచి పనులు చేయాలని, అభివృద్ధి, సంక్షేమ విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. భగవంతుని ఆశీస్సులు మంథని నియోజకవర్గం ప్రజల ప్రేమ, అభిమానంతో మన ప్రాంతం అంతా సస్యశ్యామలం కావాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, మంథని నియోజకవర్గ ప్రజలకు క్రోది నామ శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు

ముగ్గురిపై కేసు నమోదు

**కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 09 (జనంసాక్షి)**



కరీంనగర్ గోపాల్ పూర్ రేషన్ డీలర్ అయిన బెజ్జంకి అంజయ్య ప్రభు త్వం పేదలకు పంపిణీ చేయు రేషన్ బియ్యాన్ని అక్రమంగా అధిక ధరకు విక్రయించేందుకు దుర్శేడ్ గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు యజమాని అయిన మొగసాల సంతోష్ రెడ్డి కి రైస్ మిల్లుకు తరలిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్ స్పెషల్ బ్రాంచ్, రూరల్ పోలీసులు సంయుక్తంగా సోమవారం అర్ధరాత్రి జరిపిన దాడిలో ట్రాలీ ఆటోలో అక్ర మంగా తరలిస్తున్న 810 సంచుల బియ్యాన్ని దాదాపు 504 క్వింటాళ్లు పట్టుకున్నారు. తరలించేందుకు ఉపయోగించిన ట్రాలీ వాహనాన్ని సైతం సీజ్ చేసి ముగ్గురిపై రేషన్ డీలర్ అంజయ్య, వెంకటేశ్వర రైస్ మిల్లు యజమాని సంతోష్ రెడ్డి, ట్రాలీ డ్రైవర్ మధుల పై 420 ఐపీసీ , సెక్షన్ 07 ఆఫ్ ఈసి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్ తెలిపారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి

దెబ్బతిన్న పంటలకు తక్షణమే పరిహారం చెల్లించాలి.. బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**బోధన్(జనంసాక్షి):** వడగళ్ళ వానకు పంట నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బోధన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివసాయి పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి కురిసిన వడగళ్ల వానకు వరి ధాన్యం వందల ఎకరాల్లో నేలనొరిగిన విషయం తెలిసిన బోధన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పెంటాఖుర్ధు, పెంటాకుర్ధు క్యాంప్, సాలంపాడ్ గ్రామాలలో నేలనొరిగిన వరి పంటను పరిశీలించారు. వ్యవసాయ అధికారులు సత్వరమే పంట పర్యవేక్షణ చేపట్టి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి నిబంధనలు లేకుండా పంట నష్టం వాటిల్లిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సైతం వెనుకాడ బోమని హెచ్చరించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించకపోవడం వలనే రైతులకు

మిగతా 2లో..



## బండెనకబండికట్టి..

### ఉత్సాహంగా ఉగాది వేడుకల్లో‘ఆది’

**వేములవాడ (జనంసాక్షి):**

శ్రీక్రోది నామ నూతన సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి రైతు మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం మత్తడి పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించాం శ్రీ క్రోది నామ సంవత్సరం సందర్భంగా రైతులు తమ ఎద్దులతో, సాగుబాట పట్టే విధంగా నూతన సంవత్సరం మొదటి రోజున ఎడ్లకు ప్రత్యేకంగా అలంకరణ చేసి నాగండ్లను కట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ వ్యవసాయ క్షేత్రాలను చదును చేయడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తుందని మన ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు .నూతన సంవత్సరంలో రైతు వర్గంతో పాటు రాష్ట్ర ప్రజలకు అంతే మంచే జరగాలని వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పాడిపంటలతో వర్ధిల్లాలని వేడుకొన్నారు..అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్లలో కొనసాగిస్తూ ముందుకు పోతామన్నారముస్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పుల్కం రాజు,కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, తోట రాజు, చిలక రమేష్ ,పండు, కదారి రాములు ,మహాలక్ష్మి రైతు మిత్ర మండలి సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పంటల పరిశీలన

బోధన్(జనంసాక్షి): సోమవారం రాత్రి కురిసిన అకాల వడగళ్ళ వానకు దెబ్బతిన్న పంటలను మంగళవారం వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారిని సుజాత పరిశీలించారు. మందర్న గ్రామంలో చేతికి వచ్చిన వరి పంట దాదాపుగా నేల రాలడం జరిగింది. అలాగే గ్రామంలోని పెద్దఎత్తున





## ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (జనంసాక్షి).** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ స్థానచార్యులు అప్పాల భీమ శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో స్వస్తి పుణ్యాహ వాచనముతో ఉత్సవాలను ప్రారంభించారు. ఉగాది పర్వదినం సందర్భగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో శ్రీ క్రోధి నామ పంచాంగములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతరామచంద్ర స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి నుండి 9 రోజుల పాటు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ నెల 17 న శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరగనుంది. మరో వైపు నూతన సంవత్సర ఉగాది పర్వదినం వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ఓపెన్ స్లాబ్ లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, పట్టణ పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించాలి

**మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోనగంటి మల్లయ్య.**

**జమ్మికుంట, ఏప్రిల్ 9 (జనం సాక్షి):**



రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్లతో మున్నూరు కాపు ఆర్థిక కార్పొరేషన్ ప్రకటించాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోనగంటి మల్లయ్య అన్నారు. స్థానిక మండల కేంద్రంలో మంగళవారం మున్నూరు కాపు యువగర్జన పోస్టర్ ను మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏభూషి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పొన గంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, మున్నూరు కాపు సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సాయిని రవి ,ఆకుల రాజేందర్ లు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 14 తేదీన కరీంనగర్ లోని వి.కన్వెన్షన్ హాలులో ఉదయం 10 గంటలకు మున్నూరు కాపు యువగర్జన సమావేశం ఉంటుందని, అట్టి సమావేశానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మున్నూరు కాపు యువత తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అలాగే పటేల్ గెజిట్ కోసం పోరాడవలసిన ఆవశ్యకత ఉందన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ కేటాయిస్తే ఆర్థికంగా వెనుకబడినటువంటి కుల బాంధవుల పిల్లల చదువులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో కులం పరంగా అత్యధిక శాతం కలిగి ఉన్న మున్నూరు కాపులు ఐకమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. సామాజికంగా ,ఆర్థికంగా ,రాజకీయంగా, విద్య, ఉద్యోగపరంగా వెనుకబడి పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొత్తూరి రాజేందర్, బరిగెల అనుదీప్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, పొనగంటి సారంగం, మేడిపల్లి రవీందర్ సీనియర్ రిపోర్టర్లు కొలకాని రాజేందర్, పంతాటి రవీందర్ , నాయకులు ఆకుల నారాయణ , పొనగంటి సతీష్, పొనగంటి శ్రీధర్, ప్రభాకర్, వెంకన్న, కొమురయ్య తదితరులు ఉన్నారు.







# ఊరూరా ఘనంగా ఉగాది వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో**

ఉగాది పర్వదినం సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడు కలు నిర్వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,బిజెపి పట్టణ అధ్యక్షులు,కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, అర్బన్ మండల అధ్యక్షులు చింతపల్లి వేంకటేశ్వర రావు,సంటి అంజిబాబు,పిన్నింటి హను మండ్లు, ద్వారక శ్రీదేవి, రాధిక, నామాల శేఖర్, జవ్వాజి రాజశేఖర్,చందనం సత్యనారాయణ,బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉగాది వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్నఆలయంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ నిర్వ హించారు. శ్రీరామనవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజు లపాటు నిర్వహించబడతాయని తెలిపారు

**ముస్తాబాద్‌లో**

మొర్రాయిపల్లే గ్రామంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చడిని , అందించడం జరిగింది మాజీ సర్పంచులు, సడిమెల్ల ఎల్లం, రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ మింగని శ్రీనివాస్, వివిధ కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు ప్రముఖులు గ్రామ ప్రజలు పంతులు పాల్గొన్నారు

**సైదాపూర్‌లో..**

సోమారం గ్రామంలో ప్రతి సంవత్సరం గౌడ సంఘం అధ్యక్షులు వీరగోని సమ్మె గౌడ్ ఆధ్వర్యంలో ఉగాది ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూజారి నాంపల్లి మల్లికార్జున్,గౌడ సంఘం అధ్యక్షులు వీరగోని సమ్మయ్య గౌడ్,వీరగోని కనకయ్య గౌడ్,దాసరపు సదానంద గౌడ్,దొనికిన వేణుగోపాల్ గౌడ్,పెరుమాండ్ల రాజబాబు గౌడ్, పైడిమల్ల కుమార్ స్వామి గౌడ్,వీరగోని శంకర్ గౌడ్,మహేందర్ గౌడ్,రమేష్ గౌడ్,రాజు గౌడ్,పంతాంగిరమేష్ గౌడ్,శేఖర్ గౌడ్, కాశపాక సదానందం,అర్జున్ గౌడ్,నాని గౌడ్ పాల్గొన్నారు.

**మంథనిలో..**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ దేవాలయమైన స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయం మంగళవారం ఉగాది శోభను సంతరించుకుంది. స్వామి వారి దర్శనం కోసం వేకువ జాము నుంచి బారులు తీరారు. వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజాత, ఈవో కాంతారెడ్డి చర్యలు తీసుకున్నారు. గోదావరిఖని టూ టౌన్ సీ. ఐ రవీందర్, ఎస్. ఐ మామిడాల చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**రుద్రంగిలో**

రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి జెడ్పిటిసి గట్ల మినయ్య, డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి,నాయకులు తర్రె మనోహర్,కొమిరె శంకర్, మాడిశెట్టి ఆనందం,పల్లి గంగాధర్,గండి నారాయణ,మంచే రాజేశం,చెప్యాల గణేష్,ఎర్రం గంగానర్సయ్య,కర్ణావత్తుల దేవేందర్,మాడిశెట్టి అభిలాస్,అట్టే పెల్లి మెసల్లేషం,బైరి గంగమల్లయ్య,సిరికొండ రవి,కోటగిరి శ్రీనివాస్,తర్రె లింగం,ఎర్రం రాజలింగం,కోటగిరి రాములు,పుర ప్రముఖులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ముత్తారంలో**

మండలంలోని లక్కారంలో గల శ్రీ సీతారాముల దేవాల యంలో , అదేవిధంగా పోతారం గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మాజీ ఎంపిపి అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంతో రాశి ఫలాలతోపాటు పంచాంగాన్ని వినిపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.








## గోల్డ్ మెడల్ సాధించిన శ్రీజ ను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి ) : హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన ఖే లో ఇండియా ఉమెన్స్ వెయిట్ లిఫ్టింగ్ లీగ్ నేషనల్స్ లో తెలంగాణ రాష్ట్రం పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామానికి చెందిన పులి శ్రీజ బంగారు పతకం సాధించింది. పులి బ్రహ్మం - లక్ష్మి కూతురు శ్రీజ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల శ్రీజను మంత్రి శ్రీధర్ బాబు అభినందించి శాలువ తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఓమౌజయా: ప్రజ్ఞాన క్షేత్రంలో అన్నదానం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 09, (జనంసాక్షి):ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఓమౌజయా: ప్రజ్ఞాన క్షేత్రంలో సాంప్రదాయ బద్ధంగా 24 గంటల యజ్ఞం మరియు 22 రకాల వంటలతో మంగళవారం నిర్వహించిన ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. శ్రీశ్రీశ్రీ పరమ పూజ్య మహా ప్రేమావతార స్వయంభూ: ఆదిపరబ్రహ్మ జైమహావిభోశ్రీ: వారి దివ్యానుగ్రహ మహిమాన్విత సన్నిధానములో శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది వేడుకలను లోక కళ్యాణార్థమై శ్రీ సుదర్శన చండీ చక్ర యజ్ఞం 24 గంటలు నిర్విరామముగా ఓమౌజయాం ఏకోపాసన మహా ధర్మం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి బుధవారము 10వ తేది ఉదయం 4 గంటల వరకు ఉంటుందని యజ్ఞం నిర్వాహకులు తెలిపారు. బుధవారము రోజున ఉదయం పూర్ణాహుతి అనంతరం శ్రీప్రభు వారి అనుగ్రహ ప్రవచనముతో ఉగాది మహోత్సవ వేడుకలు ముగుస్తాయని వివరించారు. ఈ వేడుకల్లో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఆదుకోవాలి

ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన ఉంటూ పోరాటాలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంటాఖుర్ధ్ క్యాంపు మాజీ సర్పంచ్ మద్దినేని శ్రీనివాసరావు, పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవిగౌడ్, నడ్పి మక్కయ్య, రైతులు రాజు, చినుగొండ, సాయిలు, ఎఈవో సాయి చరణ్ తదితరులు ఉన్నారు.

## దెబ్బతిన్న పంటల పరిశీలన

ఉన్న మామిడి తోటలోని కాయలు కూడా నేలకు రాలిపోయాయి. ఈ విధంగా నష్ట పోయిన వరి, మామిడి పంటలను రైతులతో కలిసి ఎఈవో సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని రైతులు వ్యవసాయఅధికారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హున్సా సహకార సంఘ అధ్యక్షులు మందర్న రవి, గ్రామ రైతు నాయకులు ముప్పాడి లక్ష్మణ్, నష్టపోయిన వరి, మామిడి రైతులు పాల్గొన్నారు.

## నేతన్నకు అండగా భరోసా దీక్ష



బోయిన్ పల్లి ఏప్రిల్ 09 (జనం సాక్షి ) రాజన్న సిరిసిల్ల జిల్లా లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో రేపు జరపతలపెట్టిన నేతన్నకు అండగా భరోసా దీక్ష కార్యక్రమాన్ని వాయిదా వేసినట్టుగా బండి సంజయ్ కార్యాలయం ప్రకటించినట్టుగా మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఎందుకంటే నేతన్నల ప్రధాన డిమాండ్లైన బతుకమ్మ చీరెల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించడంతో పాటు , సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు కొత్త ఆర్డర్లు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో దీక్షను వాయిదా వేసినట్టు తెలిపారు. అట్లాగే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు, నేతన్నల అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని బీజేపీ బోయినపల్లి మండల శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఏడపెల్లి పరశురామ్, ఉపాధ్యక్షులు , రెడ్డవేణి రాజు, ఎస్ సి మోర్చ అధ్యక్షులు సుంకపాక ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు

రుద్రంగి ( జనం సాక్షి ):

రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ పద్మశాలి సంఘ నూతన కార్యవర్గన్ని మంగళవారం (ఉగాది) సందర్భంగా ఎన్నుకున్నారు. పద్మశాలి కుల సభ్యులు స్థానిక మార్కండేయ మందిర ఆవరణలో సమావేశం నిర్వహించి అధ్యక్షుడిగా బాసని ఓం ప్రకాష్ ,ప్రధాన కార్యదర్శిగా మంచే రమేష్, ఉపాధ్యక్షుడిగా పులి లక్ష్మిరాజం, కార్యదర్శిగా మ్యాకల రమేష్, కోశాధికారిగా బాసని దయానందం లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమని ఎన్నుకున్న పద్మశాలి కుల సభ్యులకు, పాండి పెద్ద మనుషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.